జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 10 ఆగస్టు 2026 | పేజీలు : 8

## ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి



- ఆదివాసీ సమాజ సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా
- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు
- సంప్రదాయ దుస్తులు, వాయిద్యాలు, నృత్యాలతో ఆకట్టుకున్న ఆదివాసీల ర్యాలీ

# రోడ్డు వెడల్పు చేసినా.. ఆక్రమణలు ఆగేదెప్పుడు?

- మంచిర్యాల పట్టణం లో " సుందరీకరణ" పేరున " రోడ్డు వెడల్పు"
- మాయాజాలం-వాహన దారుల కష్టాల పై "ప్రజాజ్యోతి" లో ప్రత్యక కథనం
- కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు.. పార్కింగ్ లేక రోడ్డే పార్కింగ్‌గా మారిన వైనం
- మార్కెట్ ఏరియాలో సుందరీకరణకు అడ్డుగా అక్రమ వినియోగం.. అధికారుల తీరుపై వహనదారుల, ప్రజల అసంతృప్తి





## బోనాలతో తరలివచ్చిన భక్తజనం.. జాతరలో మైసమ్మ తల్లికి నీరాజనం



ఆషాఢ మాస బోనాల సందర్భంగా బొక్కలగుట్ట జాతీయ రహదారి పక్కన కొలువుదీరిన గాంధారి మైసమ్మ తల్లి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఆషాఢ మాస బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని మందమర్రి, బెల్లంపల్లి, మంచిర్యాల పరిసర ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు జాతరకు తరలివచ్చారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరగా.. మైసమ్మ నామస్మరణతో జాతర ప్రాంగణం మార్మోగింది.కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.



# ఈ ఆలయ మనుగడ కొనసాగేదెలా?

## కోమటిపల్లి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి ప్రభుత్వ అండ అవసరం

## శాశ్వత ఆదాయ వనరు కల్పించాలి విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్





**మంచిర్యాల, 9, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తరతరాల ఆధ్యాత్మిక వారసత్వానికి, వైష్ణవ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన కోమటిపల్లి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి ప్రభుత్వం అండగా నిలిచి శాశ్వత ఆదాయ వనరు కల్పించాలని విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ కోరారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి దాదాపు మూడు శతాబ్దాల చరిత్ర ఉన్నప్పటికీ ప్రస్తుతం స్థిరమైన ఆదాయ వనరు లేకపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. తమిళనాడులోని శ్రీరంగం సమీపంలోని కూరం గ్రామానికి చెందిన కూరత్తాళ్వార్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్తగా, శ్రీవైష్ణవ సంప్రదాయంలో విశిష్ట స్థానాన్ని పొందారని తెలిపారు. శ్రీ రామానుజాచార్యులు విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని స్థాపించి వైష్ణవ మతాన్ని విస్తృతంగా ప్రచారం చేసిన కాలంలో కూరత్తాళ్వార్ ఆయన శిష్యులుగా మారారని, శ్రీరంగనాథుని అనుగ్రహంతో కూరత్తాళ్వార్‌కు శ్రీ పరాశర భట్టర్, శ్రీ వేదవ్యాస భట్టర్ అనే ఇద్దరు కుమారులు జన్మించారని వివరించారు. వారిని కూడా శ్రీరంగనాథుని సేవకు అంకితం చేశారని, కాలక్రమంలో భట్టర్ పీఠం శ్రీరామానుజాచార్యులు స్థాపించిన 74 పీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిందన్నారు. శ్రీరంగంలోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో నేటికీ భట్టర్ సంప్రదాయానికి ప్రత్యేక గౌరవం, లాంఛనాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ వైష్ణవ గురుపరంపరకు చెందిన శ్రీ వేదవ్యాస భట్టర్ వారి సంతతి సుమారు 700 నుంచి 800 సంవత్సరాల క్రితం అప్పటి నైజాం రాష్ట్ర ప్రాంతమైన నేటి తెలంగాణలో పర్యటించినట్లు స్థానిక చరిత్ర చెబుతోందన్నారు. మహబూబాబాద్ ప్రాంతంలోని పలువురు భూస్వాములు వారి విశిష్టాద్వైత బోధనలకు ఆకర్షితులై శిష్యులుగా మారి గురువులకు 18 గ్రామాలను అగ్రహారాలుగా సమర్పించినట్లు తెలిపారు. అందులో కోమటిపల్లి గ్రామంలో శ్రీవైష్ణవ గురువులు స్థిర నివాసం ఏర్పరచుకున్నారని వివరించారు. దాదాపు 300 సంవత్సరాల క్రితం శ్రీ వేదవ్యాస వెంకట నరసింహ భట్టర్ తమ వ్యవసాయ క్షేత్రంలో బావి తవ్విస్తుండగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి, నాగదేవత విగ్రహాలు బయటపడినట్లు స్థానిక సంప్రదాయం చెబుతోందన్నారు. వాటిని బయటకు తీసి తాటాకులతో చిన్న పాక నిర్మించి నిత్య ధూప, నైవేద్యాలు ప్రారంభించారని, అనంతరం శ్రీ రామ పిళ్ల భట్టర్ వ్యవసాయ బావిలో హనుమంతుని విగ్రహం లభించడంతో ఆ విగ్రహానికి కూడా పూజలు ప్రారంభించారని తెలిపారు. కాలక్రమేణా చిన్న పాకలో ఉన్న దేవతలకు శాశ్వత ఆలయం నిర్మించాలనే సంకల్పం ఏర్పడిందని, కోమటిపల్లి గ్రామంలో జన్మించి హైదరాబాద్ జైలు శాఖలో ఉద్యోగం చేసిన శ్రీ మరత్తమ్మాళ్ శ్రీనివాసాచార్యులు బంధుమిత్రుల నుంచి విరాళాలు సేకరించి ఆలయ నిర్మాణానికి కృషి చేశారని చెప్పారు. 1975లో పెద్ద జీయర్ స్వామివారి స్వహస్తాలతో విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించి నిత్య ధూప, నైవేద్యాలను కొనసాగించినట్లు వివరించారు. తదనంతరం కోమటిపల్లిలో జన్మించి ఆస్ట్రేలియాలో నివసిస్తున్న శ్రీ పరాశర హృషీకేశ భట్టర్ తన జన్మభూమికి, ఆలయానికి సేవ చేయాలనే సంకల్పంతో విదేశాల్లోని భక్తుల నుంచి విరాళాలు సేకరించారని తెలిపారు. తన సొంత ఖర్చుతో పాటు శ్రీ వేదవ్యాస వెంకట భట్టర్ వద్ద కొంత భూమిని సేకరించి ఆలయాన్ని పునఃప్రతిష్ఠ చేయించారని, ఇది ఆలయ చరిత్రలో మరో ముఖ్యమైన ఘట్టంగా నిలిచిందన్నారు. అయితే ఇంతటి చరిత్ర, ఆధ్యాత్మిక వారసత్వం ఉన్న ఈ ఆలయానికి నేడు శాశ్వతమైన, స్థిరమైన ఆదాయ వనరు లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. భక్తులు అందించే విరాళాలపైనే నిత్య ధూప, నైవేద్య కార్యక్రమాలు ఆధారపడి ఉన్నాయని, అర్చకుల పారితోషికం, పరిచారకుల ఖర్చులు, విద్యుత్ బిల్లులు, ఆలయ నిర్వహణ వంటి నిత్యావసరాలను భరించడం నిర్వాహకులకు భారంగా మారిందన్నారు. మరోవైపు గ్రామంలోని శ్రీవైష్ణవ ఆచార్యుల వారసులు ఉద్యోగ, ఉపాధి కారణాలతో హైదరాబాద్, ఇతర నగరాలు, విదేశాలకు వలస వెళ్లారని, గ్రామంలో మిగిలిన కుటుంబాల ఆర్థిక పరిస్థితులు కూడా గతంలో మాదిరిగా లేకపోవడంతో ఆలయ నిర్వహణ మరింత కష్టసాధ్యంగా మారిందన్నారు. ఇంతటి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన ఆలయం భవిష్యత్తులో కొనసాగేదెలా అనే ప్రశ్న ప్రతి భక్తుడి ముందూ నిలుస్తోందన్నారు. ప్రభుత్వం ఈ ఆలయ చరిత్రను, వైష్ణవ సంప్రదాయంతో ఉన్న అనుబంధాన్ని గుర్తించి నిత్య పూజలు నిరంతరాయంగా జరిగేలా శాశ్వత ఆదాయ వనరును కల్పించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడంతో పాటు పూజలు, అర్చకుల సేవలు, విద్యుత్ తదితర నిర్వహణ ఖర్చులకు నిరంతర ఆర్థిక సహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇది కేవలం ఒక గ్రామంలోని ఆలయ సమస్య కాదని, తరతరాలుగా వస్తున్న ఒక ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని, చారిత్రక వారసత్వాన్ని కాపాడే బాధ్యత అని ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. ఒకసారి ఇటువంటి పురాతన ఆలయాలు నిర్లక్ష్యానికి గురై పూజలు నిలిచిపోతే వాటి వెనుక ఉన్న శతాబ్దాల చరిత్ర కూడా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందుకే కోమటిపల్లి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, భక్త సమాజం, దాతలు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా అండగా నిలిచి ఆలయానికి శాశ్వత ఆదాయం కల్పించి నిత్య పూజలు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ కోరారు.

## కోయగూడెం ఓసీ--3 బ్లాక్‌ను సింగరేణికే దక్కేలా చర్యలు తీసుకోవాలి

### అరబిందో ఫార్మా నుంచి బ్లాక్ విముక్తి హర్షణీయం

### సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు, జేబీసీసీఐ సభ్యుడు మంద నరసింహారావు మంద నరసింహారావు



**మంచిర్యాల, 9,ఆగస్టు (ప్రజాజ్యోతి):** కోయగూడెం ఓసీ--3 బ్లాక్‌ను అరబిందో ఫార్మా కంపెనీ నుంచి రద్దు చేసి విముక్తి కల్పించడం పట్ల సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు, జేబీసీసీఐ సభ్యుడు మంద నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ బ్లాక్‌ను భవిష్యత్తులో నిర్వహించే రీటెండర్‌లో సింగరేణి సంస్థ దక్కించుకునేలా అన్ని కార్మిక సంఘాలు, సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో కృషి చేయాలని ఆయన కోరారు. కోయగూడెం ఓసీ--3 బ్లాక్‌ను సుమారు నాలుగు సంవత్సరాల క్రితం టెండర్లలో అరబిందో ఫార్మా కంపెనీ దక్కించుకుందని మంద నరసింహారావు తెలిపారు. ఈ బ్లాక్ 1/70 చట్ట పరిధిలో ఉండటంతో పాటు, ప్రాజెక్టుకు సంబంధించిన కేసు కూడా పెండింగ్‌లో ఉందన్నారు. ఈ నేపథ్యంలో బ్లాక్‌ను రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) మొదటి నుంచీ డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. అనేక ఆటంకాల కారణంగా ప్రైవేటు సంస్థ బొగ్గు ఉత్పత్తి చేపట్టకపోవడంతో ఎట్టకేలకు బ్లాక్ రద్దు కావడం సంతోషకరమన్నారు. రీటెండర్ నిర్వహిస్తే మణుగూరు డీప్‌సైడ్ బ్లాక్ మాదిరిగా కోయగూడెం ఓసీ--3 బ్లాక్‌ను కూడా సింగరేణి సంస్థ దక్కించుకునేలా అన్ని వర్గాలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బ్లాక్‌ను సింగరేణికి కేటాయించేలా జరిగే పోరాటాల్లో కార్మికులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా సత్తుపల్లి ఓసీ--3 బ్లాక్ విషయంలోనూ తగిన చర్యలు తీసుకోవాలని మంద నరసింహారావు కోరారు. అవంతిక కంపెనీ బ్లాక్‌ను దక్కించుకుని నాలుగేళ్లు గడిచినా అనేక కారణాలతో ఇప్పటికీ బొగ్గు ఉత్పత్తి చేపట్టలేదన్నారు. ముఖ్యంగా ఓవర్‌బర్డెన్ (ఓబీ) తొలగించేందుకు ప్రైవేటు సంస్థకు అవసరమైన స్థలం అందుబాటులో లేకపోవడం సమస్యగా మారిందని తెలిపారు. సింగరేణి స్థలం ఇవ్వాలని కోరినప్పటికీ పరిస్థితులు అనుకూలించలేదన్నారు. సత్తుపల్లి ఓసీ--3 బ్లాక్‌ను కూడా రద్దు చేసి సింగరేణికి వచ్చే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సింగరేణి యాజమాన్యం, కార్మిక సంఘాలు కలిసి ప్రయత్నించాలని ఆయన కోరారు. సింగరేణి భవిష్యత్తును కాపాడేందుకు బొగ్గు బ్లాకులను సంస్థ పరిధిలోనే అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# బోనాలతో తరలివచ్చిన భక్తజనం.. జాతరలో మైసమ్మ తల్లికి నీరాజనం

## ఆషాఢ మాస బోనాల సందర్భంగా గాంధారి మైసమ్మ జాతర

**రామకృష్ణాపూర్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):** ఆషాఢ మాస బోనాల సందర్భంగా బొక్కలగుట్ట జాతీయ రహదారి పక్కన కొలువుదీరిన గాంధారి మైసమ్మ తల్లి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య జరిగింది.





ఆషాఢ మాస బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని మందమర్రి, బెల్లంపల్లి, మంచిర్యాల పరిసర ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు జాతరకు తరలివచ్చారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరగా.. మైసమ్మ నామస్మరణతో జాతర ప్రాంగణం మార్మోగింది. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు గొర్రెలు, కోళ్లను నైవేద్యంగా సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వంటావార్పులు చేసుకుని విందులు చేసుకున్నారు.

### బోనాలతో వెల్లువెత్తిన మహిళల సందడి

క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిశెల సంధ్యారాణి, రాజారమేష్ దంపతులు సంప్రదాయబద్ధంగా బోనం ఎత్తుకుని డప్పు చప్పుళ్ల మధ్య గాంధారి మైసమ్మ తల్లికి బోనం సమర్పించారు. వారితో పాటు మహిళలు అధిక సంఖ్యలో బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### డప్పుల దరువులకు పోతురాజుల జోష్

బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల దరువులకు అనుగుణంగా పోతురాజులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సంప్రదాయ విన్యాసాలతో భక్తులను అలరించారు. డప్పుల మోత, బోనాలతో మహిళల సందడి, పోతురాజుల జోష్‌తో జాతర ప్రాంగణం హోరెత్తింది.

### భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు

జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ పరిసరాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జాతర ప్రాంగణాన్ని పర్యవేక్షించారు.

### ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

గాంధారి మైసమ్మ ఆలయం జాతీయ రహదారిని ఆనుకుని ఉండటంతో భక్తుల రద్దీ నేపథ్యంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రత్యేక ట్రాఫిక్ డైవర్షన్లతో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు.

### ప్రశాంతంగా ముగిసిన జాతర

భక్తుల రద్దీని పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించారు. ఆలయ కమిటీ ఏర్పాట్లు, పోలీసుల పటిష్ట బందోబస్తు మధ్య ఆషాఢ మాస బోనాల సందర్భంగా నిర్వహించిన గాంధారి మైసమ్మ తల్లి జాతర ప్రశాంతంగా ముగిసింది.

# నిర్మల్‌లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు






**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 9 ,( ప్రజాజ్యోతి ).** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని టిఎన్జీవో భవనంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఆదివాసీల ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, అస్తిత్వం, హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఆదివాసీ యువత విద్య, ఉపాధి, విభిన్న రంగాల్లో ముందుకు సాగేందుకు తగిన అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ నిహారిక, నిర్మల్ గ్రామీణ మండల తహసిల్దార్ ప్రభాకర్, నాయకులు మంద మల్లేష్, నైతం భీమ్ రావు, తొడసం శంభు, తొడసం గోవర్ధన్, ముసలి చిన్నయ్య, సాకి లక్ష్మణ్, సంచు శ్రీనివాస్, పెంధొర్ మాధవ్ రావు, పి. శంకర్, సంఘపు నరసయ్య, ఈశ్వర్, సురేశ్, వివిధ సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ లో కొమురం భీం విగ్రహానికిఘన నివాళి

**అడవులపై ఆదివాసీలకు హక్కు, అటవీ అధికారులు సహకరించాలి**

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి**



**ఖానాపూర్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి )** అటవీ భూములకు పై ఆదివాసులకు హక్కు ఉందని అటవీ శాఖ అధికారులు ఆదివాసులకు సహకరించాలి తప్ప సహనం కోల్పోయిన చేయకూడదని ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ అన్నారు ఖానాపూర్ పట్టణంలోని చౌరస్తా వద్ద ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పోరాట వీరుడు కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదివాసీ నాయకులతో కలిసి నినాదాలు చేశారు. ఆదివాసీల హక్కులకై ఎందరో అమరవీరులు ప్రాణ త్యాగాలు చేశారని జల్,జంగల్, జమీన్ సాధన కొరకు చేసిన పోరాటయోధుడు కొమురం భీం అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ ఖానాపూర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గొర్రె గంగాధర్ కౌన్సిలర్ నిమ్మల రమేష్ పర్లపాడు సర్పంచ్ సచిన్ పోలంపల్లి మడిగేలా గంగాధర్ వెంకటప్పయ్య బక్కశెట్టి కిషోర్ నాయకులు,ఆదివాసీ సంఘ నాయకులు, లతోపాటు ఏఐకేఎంఎస్ ప్రజాతంత్ర మాస్లైన్ జిల్లా కార్యదర్శి నందిరామయ్య స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ఆకట్టుకున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ నృత్యం

**ఆ ఆనందంలో కలిసిచిందు లేసిన ఎస్పీ,జిల్లా కలెక్టర్, పీవో, ఎంపి లు**

**హర్షం వ్యక్తం చేసిన ఆదివాసి అడవి బిడ్డలు**



**ఖానాపూర్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి )** ఆదివాసి పోరు బిడ్డ ఖానాపూర్ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడమ బొజ్జు పటేల్ ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ కొమరం భీమ్ కాంప్లెక్స్ ఆదివారం సాయంత్రం జరిగిన ఉత్సవాల్లో ఆదివాసి గిరిజన సాంప్రదాయ నృత్యాన్ని చేసి వివిధ భంగిమల్లో ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా పాల్గొన్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షిసా ఎస్పీ మహాజన్ అఖిల్ ఐటీడీఏ పీవో మంద మకరంద పార్లమెంట్ సభ్యులు గడం నగేష్ మాజీ ఎంపీ సోయం బాపూరావు లు ఎమ్మెల్యే నృత్యానికి ఉబ్బితబిపై కలిసి ఆడి పాడారు దీంతో ఒక్కసారిగా ఆదివాసి గిరిజన బిడ్డల్లో ఆనందం చెలరేగి ఇతర ఆదివాసి నాయకులు సైతం సంయుక్తంగా ఆడి హర్షం వ్యక్తం చేశారు పదవుల్లో ఎంతటి వాడైనా తల్లికి బిడ్డ అన్నట్లు ఆ సాంప్రదాయంలో పుట్టిన ఆదివాసి ఎమ్మెల్యే బొజ్జు పటెల్ సాంప్రదాయాన్ని మొదటినుంచి పాటిస్తూనే ఆదివాసి హక్కుల పట్ల పోరాడుతున్న వ్యక్తిగానే కాకుండా ఆడి పాడగలడు అన్న సందేహాలను నివృత్తి చేసి సభికులను సహా ఆదివాసులను తన శైలితో ఆనందపరిచారు

# రోడ్డు వెడల్పు చేసినా.. ఆక్రమణలు ఆగేదెప్పుడు?

### మంచిర్యాల పట్టణం లో " సుందరీకరణ" పేరున " రోడ్డు వెడల్పు"

### మాయాజాలం-వాహన దారుల కష్టాల పై "ప్రజాజ్యోతి" లో ప్రత్యక కథనం

### కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు.. పార్కింగ్ లేక రోడ్డే పార్కింగ్‌గా మారిన వైనం

### మార్కెట్ ఏరియాలో సుందరీకరణకు అడ్డుగా అక్రమ వినియోగం.. అధికారుల తీరుపై వహనదారుల, ప్రజల అసంతృప్తి








**మంచిర్యాల, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):**మంచిర్యాల పట్టణంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ, సుందరీకరణ పనులు పట్టణ రూపురేఖలను మార్చేలా కొనసాగుతున్నప్పటికీ, వాటి అసలు ఉద్దేశం నెరవేరుతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కోట్లాది రూపాయల వ్యయంతో ప్రధాన రహదారులను విస్తరిస్తున్నా.. విస్తరించిన స్థలాన్ని తిరిగి వ్యాపార అవసరాలకు వినియోగించడం వాహనాలను ఇష్టారాజ్యంగా రోడ్లపై నిలిపివేయడం వల్ల అభివృద్ధి ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గర్మిళ్ల ఫ్లైఓవర్ నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, సుందరీకరణ పనులు పట్టణ అభివృద్ధిలో కీలకంగా నిలుస్తున్నాయి. ఇరువైపులా సుమారు 30 అడుగుల చొప్పున స్థలాన్ని సేకరించి రహదారిని విస్తరించే పనులు చేపట్టారు. ప్రధాన వాణిజ్య ప్రాంతం కావడంతో ఎన్నో ఏళ్లుగా నెలకొన్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశించారు. రోడ్డు విస్తరణతో పాటు డ్రైనేజీ, డివైడర్లు, సుందరీకరణ వంటి పనులు చేపట్టడం కూడా ఆహ్వానించదగిన పరిణామంగానే ప్రజలు భావిస్తున్నారు. అయితే రోడ్డు విస్తరణ పనులు పూర్తవుతున్న ప్రాంతాల్లోనే మళ్లీ పాత పరిస్థితులు కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు విస్తరణకు ముందు వ్యాపారులు తమ దుకాణాల ముందు వినియోగించిన స్థలాన్ని, విస్తరణ తర్వాత కూడా కొందరు అదే విధంగా ఉపయోగిస్తున్నా రనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. షాపుల ముందు వస్తువులు ఏర్పాటు చేయడం, తాత్కాలిక స్టాళ్లు పెట్టడం, వాహనాలను రోడ్డుపైనే నిలిపివేయడం వంటి కారణాలతో విస్తరించిన రహదారి ప్రయోజనం కొంత మేరకు తగ్గిపోతోందని వాహనదారులు చెబుతున్నారు.

**రోడ్డు వెడల్పు.. మళ్లీ రోడ్డుపైనే పార్కింగ్.....**

మార్కెట్ ఏరియాలో పరిస్థితి మరింత సమస్యాత్మకంగా మారు తోంది. శ్రీ వెంకటేశ్వర భవనంతో పాటు పలు వాణిజ్య సముదా యాల్లో పార్కింగ్ కోసం కేటాయించాల్సిన సెల్లార్ ప్రాంతాలను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మొబైల్ షాపులు, ఇతర దుకాణాలు సెల్లార్లలో కొనసాగుతుండటం తో ఆయా భవనాలకు వచ్చే వాహనాలను రోడ్లపైనే నిలిపి వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో రహదారి ఎంత వెడల్పు చేసినా వాహనాల పార్కింగ్‌కు స్థలం లేకపోవడంతో రోడ్డు మళ్లీ పార్కింగ్ ప్రదేశంగా మారుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. భారీ వాణిజ్య భవనాలకు సరైన పార్కింగ్ సౌకర్యం లేకపో యినా అనుమతులు ఎలా ఇచ్చారు? పార్కింగ్ కోసం ఉద్దేశించిన సెల్లార్లను వాణిజ్య కార్యకలాపాలకు వినియోగిస్తున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**రైల్వే స్టేషన్ మార్గంలో నిత్యం రద్దీ...............**

మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఒకటి. స్టేషన్ ముందు ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సర్కిల్, హెడ్ పోస్టాఫీస్, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, సమీపంలోని వాణిజ్య సముదాయాల కారణంగా ఈ ప్రాంతంలో నిరంతరం జనసంచారం ఉంటుంది. రైళ్ల రాకపోకల సమయంలో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు పెద్ద సంఖ్యలో చేరడంతో పరిస్థితి మరింత రద్దీగా మారుతోంది. శ్రీరాంపూర్, నస్పూర్ తదితర ప్రాంతాల నుంచి రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రజలకు ఇదే ప్రధాన మార్గం కావడంతో ఈ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణ అత్యంత కీలకంగా మారింది. గతంలో కూడా రహదారి విస్తరణతో పాటు స్టేషన్ పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పరిస్థితి కొంత మెరుగుపడింది. అయితే పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణపై మరింత దృష్టి అవసరమని ప్రయాణికులు చెబుతున్నారు.

**రోడ్డు విస్తరించినా.. ఆ స్థలం మళ్లీ ఆక్రమణలోకే....?**

ప్రధాన మార్కెట్ ప్రాంతంలో రోడ్డు విస్తరణకు ముందు ఉన్న పరిస్థితులను పరిశీలిస్తే.. దుకాణాల ముందు ఆ స్థలాన్ని వ్యాపార అవసరాలకు వినియోగించడం, రోడ్డుపై వాహనాలు నిలపడం సాధారణంగా ఉండేది. రోడ్డు విస్తరణతో ఈ పరిస్థితికి చెక్ పడుతుందని ప్రజలు భావించారు. అయితే విస్తరించిన స్థలంలో కూడా కొందరు వ్యాపారులు మళ్లీ తమ వ్యాపార కార్యకలాపాలను కొనసాగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో దుకాణాల ముందు తాత్కాలిక స్టాళ్లు ఏర్పాటు చేయడం, వ్యాపార సామగ్రిని రహదారి వైపు ఉంచడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో కోట్లాది రూపాయలతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల ప్రయోజనం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

**పూల స్టాల్ లు ,పళ్ళ దుకాణ దారుల తోనూ రహదారికి ఇబ్బందులు**

మార్కెట్ ప్రాంతంలోని ఓ బట్టల దుకాణం ,ఇతర దుకాణాల ముందు రహదారుల స్థలంలో పూల స్టాల్ ,పళ్ళ దుకాణ దారుల ను ఏర్పాటు చేయించి అద్దె వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. దీనివల్ల వాహనాల రాకపోకలకు, పాదచారుల నడకకు ఇబ్బందులు ఏర్పడుతున్నా యని వారు చెబుతున్నారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టే సమయంలో సాధారణ ప్రజల నిర్మాణాలను తొలగిస్తుండగా, విస్తరించిన రహదారి స్థలాన్ని మళ్లీ వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్న వారిపై కూడా అదే స్థాయిలో చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**సెల్లార్లు పార్కింగ్‌కేనా.. షాపుల కోసమా?**

పట్టణంలోని పలు వాణిజ్య భవనాల్లో పార్కింగ్ కోసం కేటాయించిన సెల్లార్ల పరిస్థితిపై సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. సెల్లార్లలో దుకాణాలు నిర్వహించడం వల్ల భవనాలకు వచ్చే వాహనాలకు పార్కింగ్ స్థలం లేకుండా పోతుందని, ఫలితంగా రోడ్లపైనే వాహనాలు నిలిపి వేయాల్సి వస్తోందని వాహనదారులు చెబుతున్నారు. పార్కింగ్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాణిజ్య సముదాయాలపై మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని వారు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న సెల్లార్ల ను తిరిగి పార్కింగ్ కోసం ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**అభివృద్ధి పనుల ఉద్దేశం నెరవేరాలంటే.....**

పట్టణ అభివృద్ధి కోసం రోడ్డు విస్తరణ, డ్రైనేజీ నిర్మాణం, సుందరీకరణ పనులు చేపట్టడం అభినందనీయమేనని ప్రజలు అంటున్నారు. అయితే అభివృద్ధి పనులతో ఏర్పడిన అదనపు రహదారి స్థలాన్ని ఆక్రమణలకు గురికాకుండా కాపాడటం, పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం కూడా అంతే ముఖ్యమని వారు అభిప్రాయపడుతున్నారు. రోడ్డు వెడల్పు చేసిన తర్వాత కూడా అదే స్థలాన్ని వ్యాపార అవసరాలకు వినియోగిస్తే.. రోడ్డు విస్తరణ ఎందుకు చేసినట్లు? కోట్లాది రూపాయలు ఖర్చు చేసి చేపట్టిన పనుల ప్రయోజనం ఎవరికి? సుందరీకరణ ఎక్కడ కనిపిస్తుంది? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఈ అంశంపై దృష్టి సారించి, సంబంధిత అధికారుల తో సమీక్ష నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డు విస్తరణతో పాటు పార్కింగ్, ఆక్రమణలు, ట్రాఫిక్ సమస్యలపై సమగ్ర ప్రణాళిక రూపొందించి కఠినంగా అమలు చేస్తేనే కోట్లాది రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు పూర్తి ప్రయోజనం చేకూరుతుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్, ట్రాఫిక్ అధికారులు సంయుక్తంగా మార్కెట్ ఏరియాలో తనిఖీలు నిర్వహించి, విస్తరించిన రహదారి స్థలాన్ని ఆక్రమించకుండా చర్యలు తీసుకోవడంతో పాటు వాణిజ్య భవనాల్లో పార్కింగ్ నిబంధనలు అమలవుతున్నాయా లేదా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. రహదారి ప్రజల రాకపోకలకు ఉపయోగపడేలా, పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇచ్చోడ లో ఘణంగా ఆదివాసీ దినోత్సవం





**ఇచ్చోడ, ఆగస్టు 9,( ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ కిషన్ చవాన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల, కళా శాలలోని విద్యార్థులచే ఆ దివాసి వీరులు కొమురం భీమ్, బీర్సా ముండా వేష ధారణలతో పాఠశాల నుండి ర్యాలీగా బయలు దేరి మండల కేంద్రంలోని కొమురం భీం చౌక్ వరకు ర్యాలీగా వచ్చి కొమురం భీ విగ్రహానికి స్థానిక సర్పంచ్ కొడప జలైజాకు, ఆదివాసి నాయకులు ఆత్రం మహేందర్, దేవ రావు, భీమ్రావు, జగపతి, పాఠశాల అధ్యాపక బృంద సభ్యులు, తది తరులతో క లిసి కొమురం భీం విగ్రహాని కి పాలభిషేకం చేసి పూల హారాల వేసి ఘనంగా నివా ళు లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లా డుతూ రాబోయే తరాలకు దేశం కోసం ప్రాంతం కోసం అమరులైన కొమరం భీమ్, బిర్స ముండ, అమరవీరుల త్యాగాలను తెలిపేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగిందని తెలిపారు.

**హాజరైన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కుంరం కోటేష్**

ఇచ్చోడ మండల కేంద్రంలో ఆదివారం ప్రపంచ ఆదివాసీ దినో త్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆదిలా బాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కుంరం కోటేష్ హాజరైయ్యారు. ఆయనతో పాటు మేడిగూడ సార్మేడి మెస్రం సంబు, తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షులు ఆత్రం మహేందర్, తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు కోడప నగేష్, సర్పంచ్ మాడవి బింరావ్, సర్పంచ్ మెస్రం దేవరావు, సర్పంచ్ తొడషం లక్ష్మన్, సర్పంచ్ జూగ్నక్ యాదొరావ్, సర్పంచ్ కాత్లే విఠల్, మెస్రం అనంద్ రావ్, పెందుర్ కేశవ్, కోడప కోసేరావ్ టీచర్, సిడాం రాజేందర్ టీచర్, చిక్రం నాగోరావ్, రమేష్, నైతం శేఖర్, 36 గ్రామల పటేల్, దేవరి, మహాజన్, గ్రామ గ్రామల ప్రజలు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

**ఆదివాసీ సమాజ సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా**

**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

**సంప్రదాయ దుస్తులు, వాయిద్యాలు, నృత్యాలతో ఁ ఆకట్టుకున్న ఆదివాసీల ర్యాలీ**



**మంచిర్యాల, 9,ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఆదివాసీల హక్కుల పరిరక్షణ కు కృషి చేయాలని, ఆదివాసీ సమాజ సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా అని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు హామీ ఇచ్చారు .ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆదివాసీ సోదరులు, సోదరీమణులు ఘనంగా నిర్వహించిన భారీ ర్యాలీలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐబీ చౌరస్తా నుంచి పద్మనాయక ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించిన భారీ ర్యాలిని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కొక్కిరాల సురేఖ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ఆదివాసీ సమాజం దేశ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీ సమాజ అభ్యున్నతికి, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. "ఆదివాసీ సంస్కృతి మన గర్వం.. ఆదివాసీల హక్కుల పరిరక్షణ మన బాధ్యత" అని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. ఆదివాసీల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి సంక్షేమం, విద్య, ఉపాధి, అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆదివాసీల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ వారి సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

**సంప్రదాయ వేషధారణలు.. వాయిద్యాల మోత....**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ర్యాలీలో ఆదివాసీ సోదరులు, సోదరీమణులు సంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేకంగా పాల్గొనడం విశేషంగా నిలిచింది. సంప్రదాయ ఆభరణాలు, వేషధారణలతో అలంకరించుకున్న ఆదివాసీ మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. సంప్రదాయ వాయిద్యాలను వాయిస్తూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు. ఆదివాసీ కళాకారులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు, పాటలు, వాయిద్యాల మోత ర్యాలీకి ప్రత్యేక శోభను తీసుకువచ్చింది. ర్యాలీ సాగిన మార్గంలో ఆదివాసీల సాంస్కృతిక ప్రదర్శనలు మంచిర్యాల పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. రహదారుల వెంట నిలిచిన ప్రజలు ఆసక్తిగా ర్యాలీని తిలకించారు. చిన్నారులు, యువతీ యువకులు కూడా సంప్రదాయ నృత్యాల్లో ఉత్సాహంగా పాల్గొనడంతో ర్యాలీ సందడిగా సాగింది. ఆదివాసీ సమాజానికి చెందిన వివిధ వర్గాల ప్రజలు ఒకే వేదికపైకి వచ్చి తమ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తమ హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని ఆదివాసీ నాయకులు తెలిపారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కొక్కిరాల సురేఖ ఆదివాసీ సోదర, సోదరీమణులకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీల సంప్రదాయాలు, కళలు, సంస్కృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, ఆదివాసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ఆదివాసీ సోదరులు, సోదరీమణులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరడిగొండలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**-- కొమరం భీమ్ కు ఘన నివాళులు**



**నేరడిగొండ, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):**మండల వ్యాప్తంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. మండల కేంద్రంతో పాటు లకంపూర్, పిచర, గుత్పాల, నాగమల్యాల్ తదితర గ్రామాల్లో ఆదివాసీలు సంప్రదాయ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ ఐక్యతను చాటుతూ సాగిన ఈ సంబరా ల్లో గిరిజన జనసందోహం ఉత్సాహంగా పాలుపంచుకుంది.

**కొమరం భీమ్‌కు ఘన నివాళులు:**

వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గిరిజన విప్లవ వీరుడు కొమరం భీమ్ విగ్రహానికి నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. "జల్, జంగల్, జమీన్" నినాదాలతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి. సంప్ర దాయ దుస్తులు ధరించిన యువకులు, మహిళలు, చిన్నారులు ఆదివాసీ సాంస్కృతిక నృత్యాలు, పాటలతో ఆకట్టుకున్నారు.

**హక్కులు, సంస్కృతి పరిరక్షణకు ప్రతిజ్ఞ:**

ఈ సందర్భంగా ఆయా గ్రామాల నాయకులు, వక్తలు మాట్లా డుతూ.. ఆదివాసీల ప్రత్యేక సంస్కృతి, జీవన విధానం, ఆచార వ్యవహారాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యుత్, ఆర్థిక రంగాల్లో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.

**కన్నులవిందుగా సాంస్కృతిక ప్రదర్శనలు:**

గ్రామాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తమ రేపటి తరానికి ఆచార వ్యవహారాల ను అందించాలనే సంకల్పంతో నిర్వహించిన ఈ వేడుకల్లో పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ాఈ కార్యక్రమాల్లో వివిధ గ్రామాల ఆదివాసీ సర్పంచ్‌లు, గ్రామాల పటేళ్లు, రాయ్ సెంటర్ పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధు లు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ లో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ**



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 9, (ప్రజా జ్యోతి )** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భం గా ఆదివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజ ర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజ న్ ముఖ్య అతిథులుగా హా జరై కొమురం భీం, రాంజీ గోండు విగ్రహాలకు పూలమా లలు వేసి నివాళు లర్పించి, ఆదివాసీ జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా గిరిజన సంస్కృతి సంప్రదా యాల ప్రకారం పూజలు చేశారు. అనంతరం ఆదివా సులతో కలిసి ఉత్సాహంగా కలెక్టర్, ఎస్పీ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, గిరిజన నాయకులు, ప్రజలు, తదిత రులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ చోరీకి యత్నించిన నిందితుడి అరెస్ట్

లిటిల్ స్టార్ హైస్కూల్ ఎదు ట చోరీకి యత్నిస్తుండగా ప ట్టుకున్న సెక్యూరిటీ సిబ్బం ది

నిందితుడి వద్ద నుంచి 2 గ్రా ముల గంజాయి, మొబైల్ ఫోన్, స్క్రూడ్రైవర్, కత్తెర స్వాధీనం

గంజాయి కొనుగోలు చేసేం దుకు దొంగతనాలకు పాల్ప డుతున్నట్లు విచారణలో వెల్లడి

గతంలో హైదరాబాద్ లో నిందితుడిపై 6 కేసులు.. 5 దొంగతనం, ఒక హత్య కేసు



ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 9, (ప్రజా జ్యోతి ) ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిల్ చోరీకి యత్నించిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. లిటిల్ స్టార్ హై స్కూల్ ఎదుట మోటార్ సైకిల్ చోరీకి యత్నిస్తుండగా సెక్యూరిటీ సిబ్బంది నిందితుడిని పట్టుకుని పోలీసు లకు అప్పగించారు.నింది తుడు బురుపల్లి విఘ్నేష్ వంశీ, (23), స్విగ్గీ డెలివరీ బాయ్, సికింద్రాబాద్ గా గు ర్తించారు.నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.400 విలువైన 2 గ్రాముల గంజా యి, రెడ్‌మీ 5జీ మొబైల్ ఫోన్, స్క్రూడ్రైవర్, స్టీల్ కత్తెరను పోలీసులు స్వాధీ నం చేసుకున్నారు. గంజాయికి అలవాటు పడిన నిం దితుడు, గంజాయి కొనుగోలు చేసేందుకు డబ్బుల కోసం మోటార్ సైకిళ్ల దొంగత నాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది అని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సు నీల్ కుమార్ తెలిపారు. నిం దితుడు గతంలో కూడా నే రాలకు పాల్పడినట్లు విచా రణలో తేలిందని పోలీసులు తెలిపారు. అతనిపై హై దరాబాదులో గతంలో 6 కే సులు నమోదు కాగా, అం దులో 5 దొంగతనం కేసులు, ఒక హత్య కేసు ఉన్నట్లు వె ల్లడించారు. నిందితుడిపై ఆ దిలాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మోటార్ సైకిల్ చోరీ యత్నం, గంజాయి కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వన్ టౌన్ ఎస్సై నా గనాథ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫోను కు బానిసైనా పిల్లల జీవితాలు వారు మారేది ఎప్పుడు



దిలావర్ పూర్ , ఆగస్టు 9 ,( ప్రజాజ్యోతి ). స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ రాకముందు పిల్లలు శారీరక శ్రమతో, తోటి పిల్లలతో కలిసి ఆడుకు నేవారు. గూటీ బిల్లా (కర్రా బిళ్ళ): చిన్న, పెద్ద కర్రలతో ఆడే ఆట.గోలీలు, గాజు గోలీల ను గురిచూసి కొట్టే ఆట.బొంగరాలు: తాడు చుట్టి బొంగరాన్ని తిప్పే ఆట.దాగుడు మూతలు: ఒకరు కళ్ళు మూసుకుంటే మిగిలిన వారు దాక్కునే ఆట.తొక్కుడు బిళ్ళ: గడులు గీసి, బిళ్ళను కాలుతో నెడుతూ ఆడే ఆట. చింతపిక్కలతో గడులలో ఆడే నైపుణ్య ఆట.వామన గుంతలు (అష్టా చమ్మా): ఇంట్లో బోర్డుపై ఆడే సాంప్రదాయ ఆట.ఏడు పెంకులను బంతితో కొట్టి పడేసే ఆట. ఇలా చాలా ఆటలు ఆడుకునేవారు బడికి వెళ్లి రాగానే హోంవర్క్ రాసుకొని తోటి తోడు స్నేహితులతో కలిసి ఇవన్నీ ఆటలు ఆడుకునేవారు సెలవులు వస్తే చాలు అమ్మమ్మ ఇంటికి నానమ్మ ఇంటికి వెళ్లేవారు ఇప్పుడు అలాంటివన్నీ కరువైపోయాయి బడి సెలవులు వచ్చినా గాని స్కూలు ఉన్నా కానీ కళ్ళముందట మొబైల్ ఉంటే చాలు ఇలా అయిపోయింది పిల్లల జీవితాలు.

# ఉట్నూర్ లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



ఆదివాసీల హక్కులు, అభివృద్ధి కోసం సమన్వయంతో కృషి చేస్తాం ప్రజాప్రతినిధులు, అధికారులు



ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 9, (ప్రజా జ్యోతి ) ప్రపంచ ఆదివాసీ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్ లో పీఎంఆర్సీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ ప్ర జలు, నాయకులు, విద్యా ర్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రపంచ ఆదివాసీ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఆదివాసీ భవనం నుంచి కేబీ కాంప్లెక్స్ వరకు ఆదివా సీ ప్రజలు భారీ ర్యాలీ నిర్వ హించారు. సంప్రదాయ వేష ధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలతో ర్యాలీ ఉత్సాహభరి తంగా సాగింది. అనంతరం కేబీ కాంప్లె క్స్‌లోని కొమురం భీం విగ్ర హానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆదివాసీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా జిల్లా ఎం పీ గోడం నగేష్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు, మాజీ ఎంపీ సోయం బాపూ రావు, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, ఏఎస్పీ రిత్విక్ తదితరులు హా జరయ్యారు.ఈ సందర్భంగా ఆదివాసీ సంప్రదాయాలు, సంస్కృతి, కళలు, జీవన విధానాన్ని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ముఖ్య అతిథులు, అధి కారులు సందర్శించారు. ఆ దివాసీల సాంప్రదాయ ఉ త్పత్తులతో ఏర్పాటు చేసిన ఇప్ప పువ్వు లడ్డూ స్టాల్, హస్తకళల స్టాళ్లను సంద ర్శించి ఉత్పత్తుల తయారీ విధానం, వాటి ప్రత్యేకత లను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసీ కళలు, సంప్ర దాయ ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం కల్పించాల్సి న అవసరం ఉందని ఈ సం దర్భంగా పేర్కొన్నారు.

### సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కృషి

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆది వాసీ ప్రజ లు తమ ప్రాంతాల్లో నెలకొన్న వివిధ సమస్య లను ప్రజాప్రతినిధులు, అధి కారుల దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యంగా విద్య, వైద్యం, రహదారులు, విద్యుత్, తాగునీరు, మౌలిక వసతులు, పోడు భూము లు, అటవీ హక్కుల చట్టం (ఆర్ ఓ ఎఫ్ ఆర్) తదితర అంశాలపై తమ సమస్యలను వివరించారు.ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతు ల అభివృద్ధి, విద్యా-వైద్య సేవల మెరుగుదల, తాగునీరు, విద్యుత్, రహదారుల వంటి సమస్యలను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు, అధికారులు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ప్రాధా న్యత క్రమంలో పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### ఆదివాసీ సంస్కృతి, సం ప్రదాయాలను కాపాడాలి

ఆదివాసీ సంస్కృతి, సంప్ర దాయాలు ఎంతో గొప్పవని, వాటిని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒ క్కరిపై ఉందని ముఖ్య అతి థులు పేర్కొన్నారు. ఆదివాసీ కళలు, భాష, సంస్కృతి, సంప్రదా యాలను పరిరక్షి స్తూవాటికి మరింత ప్రాచు ర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవి ధంగా విద్యార్థులు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్న త లక్ష్యాలను ఏర్పరచుకో వాలని సూచించారు. పిల్ల లను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించి వారి విద్యాభివృద్ధికి తల్లి దండ్రులు సహకరించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, నైపుణ్యాభి వృద్ధి వైపు దృష్టి సారించా లని సూచించారు.

### క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో భాగంగా కోకో క్రీడలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఐటీడీఏ తరపు న శాలువాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు క్రమశిక్ష ణ, నాయకత్వ లక్ష ణాలు పెంపొందుతాయని అధికారులు తెలిపారు. అనంతరం విద్యా ర్థులు నిర్వహించిన ఆటపాటలు, సాంస్కృతి క కార్యక్రమాలను ప్రజా ప్రతి నిధులు, అధికారులు ఆసక్తిగా తిలకించారు. ఆదివాసీ సంప్రదా య నృత్యాలు,సాం స్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచాయి.విద్యార్థులు, ఆదివాసీ కళాకారులు, నాయకులు నిర్వహించిన సంప్ర దాయ నృత్యాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మ కరందు తదితర అధికారులు, ఆదివాసీ నాయకులతో కలి సి ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంతో కేబీ కాంప్లె క్స్ ప్రాంగణం ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయ నృత్యా లతో సందడిగా మారింది. ఈ సందర్భంగా అధి కారులు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినో త్సవం కేవలం వేడుక లకు పరిమితం కాకుండా ఆదివాసీల హక్కు లు, అభివృద్ధి, సంక్షే మం, సంస్కృతి పరిరక్షణపై మరింత అవగాహన కల్పించే వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. ఆదివాసీ ప్రజల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వ యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధి కారులు, ఆదివాసీ ప్రజాప్రతినిధులు, ఆదివాసీ నాయకులు, విద్యా ర్థులు, మహిళలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి తో ఆడే గజేందర్ భేటీ



నేరడిగొండ ఆగస్ట్ 9 (ప్రజాజ్యోతి ) : అమెరికా పర్యటన ముగిం చుకొని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి పారు, అనంతరం బోథ్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్య లు, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం తదితర అంశాలపై మంత్రి తో ఆడే గజేందర్ చర్చించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఈ సంద ర్భంగా పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉన్నారు.

# ఆదిలాబాద్ లో ఘణంగా యూత్ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 9, (ప్రజా జ్యోతి )** యూత్ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం ఆదిలాబాద్ జి ల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆ దిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కా ర్యాలయంలో యూత్ కాం గ్రెస్ నాయకులతో కలిసి డీ సీసీ అద్యక్షుడు డా నరేష్ జాదవ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం నిర్వహిం చిన కార్యక్రమంలో డీసీసీ డా నరేష్ జాదవ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఆవి ర్భావం, కాంగ్రెస్ పార్టీ చరి త్రలో యువత పాత్ర, దేశ నిర్మాణంలో యూత్ కాంగ్రెస్ బాధ్యతలపై ఆయన మా ట్లాడారు. యువతను రాజ కీయ, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి భవి ష్యత్ నాయకత్వా న్ని తయారు చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీకి అనుసంధా నంగా యూత్ కాంగ్రెస్ ఏర్ప డిందని డా. నరేష్ జాదవ్ తెలిపారు. నాటి నుంచి నేటి వరకు అనేక మంది యువ నాయకులు యూత్ కాంగ్రెస్ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి ప్రజా జీవితంలో కీలక బా ధ్యతలు నిర్వహించారని అ్నారు.యూత్ కాంగ్రెస్ కేవ లం రాజకీయ సంస్థగా కా కుండా యువత సమస్యల పై పోరాడే వేదికగా, ప్రజా స్వామ్య విలువలను కాపా డే శక్తిగా, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే యువజన శక్తిగా పనిచేయా లని ఆయన సూచించారు. ప్రస్తుతం దేశంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, క్రీడలు, డ్రగ్స్ సమస్య, పర్యావరణ పరిరక్షణ, మహిళా భద్రత వంటి అంశాలపై యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు క్షేత్రస్థాయిలో పని చే యాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో యువతతో మమేకమై వారి సమస్యలను తెలుసు కొని,వాటి పరిష్కారం కోసం ప్రభుత్వాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. రక్తదాన శిబిరాలు, క్రీడా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థులు నిరు ద్యోగ యువతకు అవగాహ న కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. “కాం గ్రెస్ పార్టీ చరిత్రను తెలుసు కోవడంతో పాటు, ఆ చరిత్ర మనకు అందించిన ప్రజా స్వామ్యం, లౌకికవాదం, సా మాజిక న్యాయం, సమాన త్వం వంటి విలువలను కా పాడే బాధ్యత యువత పై ఉందని యూత్ కాంగ్రెస్ కా ర్యకర్తలు పదవుల కోసం



కా కుండా ప్రజల కోసం పనిచేసే నాయకులుగా ఎదగాలి” అ ని డా. నరేష్ జాదవ్ అన్నా రు.యువతే దేశ భవిష్యత్తు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించి, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, సేవా కార్యక్ర మాల ద్వారా సమాజానికి అండగా నిలవడమే యూత్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యంగా ఉండాలి” అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ మార్కె ట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షు లు సాజిద్ ఖాన్, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనం దరావు, యూత్ కాంగ్రెస్ జి ల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనర ల్ సెక్రెటరీ శాంతన్ రావు, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ మం గేష్ దేవతాడే, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దేవదాస్ చారి, యూత్ కాంగ్రెస్ ఆది లాబాద్ నియోజకవర్గం అ ధ్యక్షులు నాహిద్, యూత్ కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగ రాజు గారుయూత్, యూత్ కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెం బ్లీ ఉపాధ్యక్షులు సామా రూ పేష్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అ ధ్యక్షులు సుగత్, కార్యకర్త లు, యువజన కాంగ్రెస్ నా యకులు, పార్టీ శ్రేణులు పా ల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నా యకులు, కాంగ్రెస్ పార్టీ కా ర్యకర్తలు పెద్ద సంఖ్యలో పా ల్గొన్నారు.

## ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్' యాప్ పైన రైతులకు అవగాహన



**దిలావర్ పూర్ , ఆగస్టు 9 ,( ప్రజాజ్యోతి ).** ఈరోజు సాంగ్వి కంజర్ గుండంపల్లీ, సముందర్ పల్లి మరియు న్యూ లోలం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి సూపర్ ఎలినో ప్రభావం గురించి వివరించారు. సూపర్ ఎల్లినో ప్రభావంతో ఆగస్టు 15 తారీకు నుంచి వర్షాలు లేవని ఐఎండి శాఖ వారు తెలియజేయడం మూలంగా ఈరోజు వ్యవసాయ ఉద్యానవన నీటిపారుదల మరియు పంచాయతీరాజ్ శాఖల సంయుక్తంగా గౌరవ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి ఖచ్చితమైనటువంటి నీటి వనరులు ఉంటే తప్ప వరి తక్కువ చేసుకోవాలని ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు విత్తుకోవాల ని, ఆయిల్ పామ్ పంట యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ పంట విస్తీర్ణాన్ని రెట్టింపు చేయాలని అలాగేఈనెల 13వ తారీకు నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించబోతున్న” ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్’ యాప్ పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది న్యూ లోలం గ్రామం లో రైతులను ఉద్దేశించి గౌరవ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ అంజి ప్రసాద్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గౌరవ సర్పంచులు, మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు జైపాల్ శ్రీనివాస్ గౌడ్ ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీలు హాజరు కావడం జరిగింది


# ఆదిలాబాద్ లో ఘణంగా యూత్ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 9, (ప్రజా జ్యోతి )** యూత్ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం ఆదిలాబాద్ జి ల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆ దిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కా ర్యాలయంలో యూత్ కాం గ్రెస్ నాయకులతో కలిసి డీ సీసీ అద్యక్షుడు డా నరేష్ జాదవ్ జెండా ఆవిష్కరిం చారు. అనంతరం నిర్వహిం చిన కార్యక్రమంలో డీసీసీ డా నరేష్ జాదవ్ మాట్లాడు తూ యూత్ కాంగ్రెస్ ఆవి ర్భావం, కాంగ్రెస్ పార్టీ చరి త్రలో యువత పాత్ర, దేశ నిర్మాణంలో యూత్ కాంగ్రెస్ బాధ్యతలపై ఆయన మా ట్లాడారు. యువతను రాజ కీయ, సామాజిక కార్యక్రమా ల్లో భాగస్వామ్యం చేసి భవి ష్యత్ నాయకత్వాన్ని తయారు చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీకి అనుసంధా నంగా యూత్ కాంగ్రెస్ ఏర్ప డిందని డా. నరేష్ జాదవ్ తెలిపారు. నాటి నుంచి నేటి వరకు అనేక మంది యువ నాయకులు యూత్ కాంగ్రెస్ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి ప్రజా జీవితంలో కీలక బా ధ్యతలు నిర్వహించారని అ న్నారు.యూత్ కాంగ్రెస్ కేవ లం రాజకీయ సంస్థగా కా కుండా యువత సమస్యల పై పోరాడే వేదికగా, ప్రజా స్వామ్య విలువలను కాపా డే శక్తిగా, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే యువజన శక్తిగా పనిచేయా లని ఆయన సూచించారు.ప్రస్తుతం దేశంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉ పాధి అవకాశాలు, క్రీడలు, డ్రగ్స్ సమస్య, పర్యావరణ పరిరక్షణ, మహిళా భద్రత వంటి అంశాలపై యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు క్షేత్రస్థాయిలో పని చే యాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి మండలం లో యువతతో మమేకమై వారి సమస్యలను తెలుసు కొని,వాటి పరిష్కారం కోసం ప్రభుత్వాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నా రు. రక్తదాన శిబిరాలు, క్రీడా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థులు నిరుద్యోగ యువతకు అవగాహ న కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. “కాం గ్రెస్ పార్టీ చరిత్రను తెలుసు కోవడంతో పాటు, ఆ చరిత్ర మనకు అందించిన ప్రజా స్వామ్యం, లౌకికవాదం, సా మాజిక న్యాయం, సమానత్వం వంటి విలువలను కా పాడే బాధ్యత యువత పై ఉందని యూత్ కాంగ్రెస్ కా ర్యకర్తలు పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే నాయకులుగా ఎదగాలి” అని డా. నరేష్ జాదవ్ అన్నా రు.యువతే దేశ భవిష్యత్తు. యువతలో నాయకత్వ లక్ష ణాలను పెంపొందించి, ప్రజ ల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, సేవా కార్యక్ర మాల ద్వారా సమాజానికి అండగా నిలవడమే యూత్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యంగా ఉండాలి” అని ఆయన పే ర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ మార్కె ట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షు లు సాజిద్ ఖాన్, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనం దరావు, యూత్ కాంగ్రెస్ జి ల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనర ల్ సెక్రెటరీ శాంతన్ రావు, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ మం గేష్ దేవతాడే, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దేవదాస్ చారి,యూత్ కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు నాహిద్, యూత్ కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధా న కార్యదర్శి వేముల నాగ రాజు గారుయూత్,యూత్ కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు సామా రూ పేష్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుగత్, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నా యకులు, పార్టీ శ్రేణులు పా ల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతి ని ధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నా యకులు, కాంగ్రెస్ పార్టీ కా ర్యకర్తలు పెద్ద సంఖ్యలో పా ల్గొన్నారు.




# ఆదివాసుల హక్కుల పరిరక్షణకై పోరాడుదాం

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి వెంకట్ నారాయణ



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 9, (ప్రజా జ్యోతి )** ఆదివాసిల హక్కుల పరిర క్షణకై సమైక్యంగా పోరాడుతామని సిపిఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.వెంకట్ నారాయణ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అదిలాబాద్ లోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్ర సీ జిల్లా కార్యాలయం కొమురం భీం భవనంలో ఆదివా సీ దినోత్సవం మడావి గణే ష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ ఎమ్ ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు బి.వెంకట నారాయణ మాట్లాడు తూ ఆదివాసుల విరోచిత పోరాటం మూలంగా సాధిం చుకున్న చట్టబద్ధ హక్కు ల న్నీ పాలకవర్గాలు ఎప్పటి క ప్పుడు అనేక కుట్రలు చే స్తూఎత్తి వేస్తున్నారని లేదా అమలు జరపడం లేదని అ న్నారు. ఈ మధ్య కాలంలో వన్యప్రాణుల రక్షణ, హరిత హారం, రిజర్వుఫారేస్ట్ తది తర పేర్ల ముసుగులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాం గబద్ధ సంస్థలను ముఖ్యంగా కోర్టులు ,పోలీసులు, అటవీ శాఖలను వినియోగించుకొని ఆదివాసీ వ్యతిరేక కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇందులో కొంత మంది అటవీశాఖ ఉన్నతా అధికారులను, స్వచ్ఛంద సంస్థలను ప్రభుత్వాలు వాడు కుంటున్నాయని, దీంతో ఆదివాసుల హక్కులు, తమ నెత్తురు చిందించి సాధించు కున్న చట్టబద్ధ హక్కులన్ని చట్టబద్ధంగానే రద్దు చేయ బడుతున్నాయని వారన్నారు. ప్రభుత్వాలు ఆదివాసు లను అక్రమనదారులుగా పే ర్కొనడం, వాటి వలస, వర్గ స్వభావానికి తగ్గట్టుగానే వ్యవహరిస్తున్నాయని అ న్నారు. రాజ్యాలు, ప్రభు త్వాలు ఏర్పడక ముందు నుండే అడవి లోనే పుట్టి పె రిగిన ఆదివాసులను అడ వులకు వేలపల ఏర్పడి సం పదల లూటీ కోసం ఆధిప త్యం కోసం ఆదివాసుల అ డవిలోకి అక్రమంగా జొరప డ్డ రాజ్యాలు, ప్రభుత్వాలు ఒక పథకం ప్రకారం దొంగే దొంగ దొంగ అని అరిసినట్లు ఆక్రమనదారులు, కబ్జాదా రులైన రాజ్యం ఆదివాసు లను ఆక్రమన దారులుగా, కబ్జాదారులుగా పేర్కొంటుం దని, దీనికి వ్యతిరేకంగా ఆ దివాసీలు ఐక్యంగా తమ హక్కుల రక్షణ కోసం, స్వ యం పాలన కోసం పోరాడి న కొమురం భీమ్ రాంజీ గోండు, బిర్సా ముండా లాంటి ఎంతోమంది ఆదివాసి బిడ్డల పోరాట స్ఫూర్తితో జల్, జంగల్, జమీన్ కోసం, ఆది వాసీ హక్కుల రక్షణ కోసం పోరాడాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు నాయకులు గౌరాల సుభాష్, పివైఎల్ రా ష్ట్ర నాయకులు మెస్రం మా రుతీ, పిడిఎస్ యు జిల్లా అ ధ్యక్షురాలు దీపాలక్ష్మి,జిల్లా ఉపాధ్యక్షుడు నాగేందర్, జి ల్లా సహాయ కార్యదర్శి ద త్తు, జిల్లా నాయకులు రం భ, అరుణ, శ్రావణి తదిత రులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటంతో హక్కులు సాధించుకుంటాం



తుడుందెబ్బ నాయకులు





## తుడుందెబ్బ ఆద్వర్యంలో ఘణంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 9 (ప్రజా జ్యోతి )** ఐక్య పోరాటం ద్వారా హ క్కులను సాధించుకుంటా మని ఆది వాసీ హక్కుల పో రాట సమితి (తుడుందెబ్బ) నాయకులు స్పష్టం చేశారు. తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఆదివారం అదిలాబాద్ జిల్లా మావల మండలం కొమరం భీంకాలనీ నుండి ఆదివాసీలు తమ సాంస్కృతి సాంప్రదాయాల లయబద్ధంగా డోల్ తుడుం ఖాళీకొం పేప్రా వాయి ద్యాలతో దిం సా చాచోయ్ కోలా టాలు గుసాడి నృత్యాలు చేస్తూ రెవిన్యూ గార్డెన్ వరకు ఆదివాసీలు భారీ ర్యాలీ నిర్వ హించి రెవెన్యూ గార్డెన్‌లో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. అనంతరం రెవెన్యూ గార్డెన్‌లో సభ నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆదివాసి ప్రముఖులు మాట్లాడు తూ లంబాడీలను ఎస్టీ జా బితా నుండి తొలగించాలి దాని కోసం కమిషన్ వేయాలి అని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు లో1/70, చట్టా న్ని సవరించాలని కేసు వేసి న గిరిజనేతరులపై ఎస్సీ, ఎ స్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి ఆదివాసీల పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మే సుప్రీంకోర్టులో కేసు వేయాలి అని అన్నారు.ఆది వాసి నిరుద్యోగ యువత కోసం స్పెషల్ డిఎస్సి వేసి ఐటిడిఏల ద్వారా బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని,జీవో నంబర్ మూడును యధావిధిగా అమలు చేయాలని, 1/70, పెసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలనీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8 లక్షల ఎకరాలలో సాగు చేస్తున్న అటవీ భూములకు హక్కు పత్రాలు జారీ చేయాలని, ఆదివాసు లపై ఫారెస్ట్ అధికారుల హ క్కులను అరికట్టాలి అని డిమాండ్ చేశారు.

# 8 గంజాయి మొక్కలు స్వా ధీనం

**పత్తి పంటలో గంజాయి పం డిస్తున్న నిందితుడు**

**బేల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు, నిందితుడు అరె స్టు, రిమాండ్**

**జైనథ్ సిఐ జి. శ్రావణ్**



**జైనథ్, ఆగష్టు 9, (ప్రజా జ్యోతి )** పత్తి పంట లో అంతర్ పంట గా గంజాయి సాగు చేస్తు న్న వ్యక్తి ని అరేస్ట్ చేసి 8 గంజాయి మొక్కలు స్వాదీనం చేసుకున్నట్లు జైనథ్ సిఐ జి. శ్రావణ్ తెలిపా రు. విశ్వసనీయ సమాచారం మేరకు బేల మండలం పిట్గావ్ గ్రామ శివారులోని నిందితుడి వ్యవసాయ పొలంలో పోలీ సులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పత్తి పంటలో అంతర పంటగా అక్రమంగా సాగు చేస్తు న్న 8 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి నిందితుడు రాథోడ్ రంగ్‌రావు (55) భీమ్‌రావు, పిట్గావ్ గ్రామం, బేల మండలం నివాసిగా గుర్తించారు. అక్రమంగా గంజాయి సాగు చేసినందుకు బేల పోలీస్ స్టే షన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గంజాయి సాగు, రవాణా, విక్ర యాలు, వినియోగానికి పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. గంజాయి సాగు చేసి సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత, రైతులు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు గంజా యి సాగు చేసే వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అంద కుండా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, మాదకద్రవ్యాల నిర్మూల నకు ప్రజలు పోలీసులకు సహకరించా లని కోరారు. జై నథ్ సీఐ జి. శ్రావణ్ ఆధ్వర్యంలో బేల ఎస్ఐ వై. మ ధుకృష్ణ పోలీసు సిబ్బంది ఈ తనిఖీలు నిర్వహించారు.

# 8 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

**మన్నూర్ గ్రామ శివారులో ఘటన**

**రూ.7,450 నగదు, 156 పే క ముక్కలు, 8 మొబైల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**గుడిహత్నూర్ ఎస్సై ఎల్ శ్రీకాంత్**




**గుడి హత్నూర్, ఆగష్టు 9, (ప్రజా జ్యోతి )** గుడిహత్నూర్ మండలం మన్నూర్ గ్రామ శివారు లో బహిరంగ ప్రదేశం లో డబ్బులు పెట్టి పేకా ట ఆడుతున్న 8 మందిని గుడిహత్నూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పెట్రో లింగ్ నిర్వహిస్తూ సంఘ టనా స్థలానికి చేరుకుని పేకాట ఆడుతున్న వారిని అదుపు లోకి తీసుకున్నారు.అరెస్టైన వారిని చిట్యాల్ల ఉశన్న, కెల్లె పల్లి కాంతారావు, మెస్రం జ లేందర్, సూర్యవంశీ వినోద్, ఎస్కే ఉస్మాన్, ధోనిపల్లి స్వామి, గెడం గోపాల్, కొడి చెర్ల సుధాకర్‌గా గుర్తించా రు. పోలీసులను చూసి మ రో ఇద్దరు వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు.వారి వద్ద నుంచి రూ.7,450 నగదు, 156 పేక ముక్కలు, 8 మొబైల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనంచే సుకున్నారు. ఈ ఘటనపై టిఎస్ గేమింగ్ యాక్ట్ -19 74లోని సెక్షన్ 9(1) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పేకాట, మూడు ముక్కలాట వంటి జూదం కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని గుడిహత్నూర్ ఎ స్ హెచ్ఓ ఎల్. శ్రీకాంత్ హె చ్చరించారు. బహిరంగ ప్రదే శాల్లో అసాంఘిక కార్య కలా పాలకు పాల్పడే వారిపై ని రంతరం నిఘా కొనసాగు తుందని తెలిపారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**మహాలక్ష్మి అమ్మవారిని ద ర్శించుకుని ప్రత్యేక పూజలు**



**ఆదిలాబాద్ టౌన్, ఆగష్టు 9 (ప్రజా జ్యోతి)** పట్టణంలోని మహాలక్ష్మి వాడ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ సన్నిధిలో జరుగుతున్న బోనాల ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆలయ కమిటీ స భ్యులు జిల్లా ఎస్పీకి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పీ ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్ర జలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## కడెం ప్రాజెక్టు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే వేడమ బొజ్జ పటేల్

**సాగునీటిని రైతాంగం జాగ్రత్తగా వాడుకోవాలి**



**కడం ఆగస్టు 9 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఏకైక ప్రాజెక్టు కడం నారాయణరెడ్డి ప్రాజెక్టు నీటిని ఆదివారం ఎమ్మెల్యే వె డమ బొజ్జు పటేల్ నీటిని విడుదల చేశారు సాగునిటిని రైతాంగం జాగ్రత్తగా వాడుకోవాలని ఈ సందర్భంగా కోరారు గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన కడెం ప్రాజెక్టును 9 కోట్ల 45 లక్షలతో మరమ్మతులు చేసి ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చేశామని శాశ్వత ప్రతిపాదికన మరిన్ని నిధులు విడుదల చేసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతాంగానికి మేలు చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు వాతావరణ అధికారులు సూచించిన మేరకు వర్షాభావం లేకున్నా రైతులు ఇబ్బంది పడకూడదన్న దృక్పథంతో నీటిని విడుదల చేశామని దీన్ని గమనించిన రైతులు పటలకు సరిపడా విధంగా నీరు వృధా కాకుండా పంటలు పండించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కడెం ప్రాజెక్టు ఏఈ ప్రవీణ్ కుమార్ తో పాటు ఖానాపూర్ జన్నారం ఏంసి చైర్మన్ పడగల భూషణ్ లక్ష్మీనారాయణ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి సతీష్ రెడ్డి పాండాపూర్ పిఎస్ఎస్ చైర్మన్ రామడుగు శైలజ రమేష్ రావు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు గంగన్న నందు నాయక్ ఆర్ రమేష్ రావు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మోడీకే మల్లేష్ యాదవ్ మండల అధ్యక్షులు రేంకల శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కట్ట శ్యామ్ సుందర్ తో పాటు పలువురు కడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసుల సంస్కృతి గొప్పది



ఆదిలాబాద్ ఎంపీ జీ.నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 9, (ప్రజా జ్యోతి )**ఆదివాసుల సంస్కృతి సాం ప్రదాయాలు గొప్పవి అని ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ అన్నా రు. ఆదివారం ప్రపంచ ఆది వాసి దినోత్సవం సందర్భం గా ఉట్నూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయ న జిల్లా కలెక్టర్ రాజశ్రీ షా, ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జు, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో మందమకరందం లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆదివాసుల ఆరాధ్య దైవంకొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు, బిజెపి నేతలు కనపర్తి చంద్రకాంత్, జీ వి ర మణ, మాజీ జడ్పీటీసీ కనక తుకారాం, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సుమ న్ జాదవ్, న్యాయవాది ఎ ట్టం రాములు, మెస్రం తుకారాం, పెందుర్ కేశవ్, సర్పంచ్ కోరంగే సుంగు, మాజీ. సర్పంచ్ కనక మొతిరాం, యశ్వంత్ తదితరులు పాల్గొ న్నారు.

# త్యాగాలే ఆదివాసీ పోరాటానికి పునాది!

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**ఆసిఫాబాద్, ఆగస్టు 9 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని వాంకిడి కేంద్రం ఆదివాసీ భవన్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను తొమ్మిది తీగలకు చెందిన ఆదివాసీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణపై నాయకులు మాట్లాడారు. ఆదివాసీలు తమ హక్కుల కోసం, జల్––జంగల్––జమీన్ కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తుచేశారు. కొమురం భీం వంటి ఆదివాసీ వీరుల త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తోంద న్నారు. ఆదివాసీ సమాజం తమ హక్కులను కాపాడుకోవడంతో పాటు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో తొమ్మిది తీగలకు చెందిన ఆదివాసీ ప్రతినిధులు, యువత, పెద్దలు పాల్గొన్నారు

## " అగడు పోచమ్మ" బోనాల జాతరలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు





**మంచిర్యాల, 9,ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 45వ డివిజన్‌లో ఆదివారం నిర్వహించిన అగడు పోచమ్మ బోనాల జాతరలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు సతీమణి మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగడు పోచ మ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా సురేఖ అమ్మవారిని దర్శించుకొని మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భం గా కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావును స్థానిక కార్పొరేటర్ దోమల సునీత––లక్ష్మణ్ దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. బోనాల జాతర సందర్భంగా డివిజన్‌లో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య––మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, పీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ ఇన్‌చార్జి నూకల రమేష్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంగాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు




**మంచిర్యాల, 9,ఆగస్టు (ప్రజాజ్యోతి):** గంగాదేవి అమ్మవారి ఆశీస్సు లతో మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ఆకాంక్షించారు. ఆదివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐబీ చౌరస్తా వద్ద నిర్వహించిన గంగాదేవి బోనాల జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గంగాదేవి అమ్మవారి కృపతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, ఆనందం వెల్లివిరియాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. గంగాదేవి బోనాల జాతర సందర్భంగా ఐబీ చౌరస్తా ప్రాంతంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఉత్సవాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు...



**తాండూర్ ఆగస్టు 9 ప్రజాజ్యోతి** తాండూరు మండల కేంద్రంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో తాండూరు మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీల హక్కులు, ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణపై నాయకులు మాట్లాడారు. "ఆదివాసీ ఐక్యతే మా బలం -- హక్కుల పరిరక్షణే మా లక్ష్యం" అనే నినాదంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. జల్–జంగల్--జమీన్‌పై ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండిగ రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం మణికుమార్, తాండూరు మండల అధ్యక్షులు యాపాల సమ్మయ్య, గౌరవ అధ్యక్షులు అల్లకొండ భీమయ్య, కార్యదర్శి బుర్స ప్రవీణ్, జిల్లా కార్యదర్శి అరికిల శంకర్, కొలవార్ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి సమ్మయ్య, విద్యార్థి సంఘం అధ్యక్షులు పసుల ధర్మయ్య, ప్రధాన కార్యదర్శి అల్లకొండ అంజయ్య పాల్గొన్నారు. అలాగే మండల నాయకులు తేకం రాజేష్, ఉరడి వెంకటేష్, మేడి చిలుకయ్య, మండిగ చిన్నయ్యతో పాటు తాండూరు మండలంలోని వివిధ గ్రామాల ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేశారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం




**మంచిర్యాల, 9,ఆగస్టు (ప్రజాజ్యోతి):** రాజీవ్‌నగర్ నుంచి నస్పూర్ వరకు 33 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్ పనులు చేపడుతున్నందున సోమవారం (ఆగస్టు 10) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు తెలిపారు .ఈ అంతరాయం కారణంగా వేములబస్తి, గాంధీనగర్, సప్తగిరి కాలనీ, హమాలివాడ, ఏ క్యాబిన్ ఏరియా, సూర్యనగర్, అశోక్ రోడ్, మజీద్‌వాడ, భగవంతువాడ, తిరుమలగిరి కాలనీ, కైలాసగిరి కాలనీ, సాయికుంట, సీతారామ కాలనీ, సున్నంబట్టి వాడ, బృందావనం కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. 33 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు విద్యుత్ సరఫరాను నిలిపివేయాల్సి వస్తోందని, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ మంచాల శ్రీనివాస్, ఏడీఈ వేణుగోపాల్ ఒక ప్రకటనలో కోరారు.

## ఆదివాసీ సంస్కృతే.. మన వారసత్వం!

### ఆచారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి: కలెక్టర్ హరిత





**ఆసిఫాబాద్, ఆగస్టు 9 ప్రజా జ్యోతి** ఆదివాసీలు పాటిస్తున్న సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు సమాజానికి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్పీ నితికా పంత్, డీఎఫ్‌వో బాలమణి, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీశ్‌బాబు తదితరులు హాజరయ్యారు.తొలుత ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తొమ్మిది తెగల అమరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కుమ్రంభీమ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీలు ప్రపంచంలోని పురాతన జాతుల్లో ఒకరని, వారి ప్రత్యేక సంస్కృతి, జీవన విధానం, సంప్రదాయాలను కాపాడుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.మారుమూల గిరిజన గ్రామాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, రవాణా తదితర మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గిరిజన యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేట్ సంస్థలతో చర్చిస్తున్నామని, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. యువత విద్య, ఉపాధి రంగాల్లో రాణించాలని సూచించారు.ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి, జీవనశైలి, ఆచారాలు ప్రత్యేకమైనవని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు రహదారులు, విద్య, వైద్యం, ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, పోడు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్‌వో, ఎమ్మెల్యే కోవ లక్ష్మి గిరిజన వేషధారణలో ఆకట్టుకున్నారు. గిరిజన మహిళలతో కలిసి దింసా నృత్యం చేసి సందడి చేశారు. విద్యార్థులు, గుస్సాడీ బృందాల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గిరిజన సంఘాల ప్రతినిధులు పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని- ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలి

మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

ఆషాఢమాస బోనాల జాతరలో నడిపెల్లి దివాకర్ రావు దంపతులు



**మంచిర్యాల, 9,ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ పట్టణం సీసీసీలో గల శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి భువనేశ్వరి మాత దేవాలయంలో నిర్వహించిన ఆషాఢమాస బోనాల జాతరలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు--రాజకుమారి దంపతులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్--ఉదయశ్రీ దంపతులు సకుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. ఆషాఢమాస బోనాల సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల జాతరలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని పిల్లలకు.. పూర్వ విద్యార్థుల చేయూత!

2006 బ్యాచ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**ఆసిఫాబాద్ , ఆగస్టు 9 ప్రజాజ్యోతి** తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు 2006 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూత అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. బెజ్జూర్ మండలం రేచిని గ్రామానికి చెందిన ఆదె భీమ్రావు, తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వారి పిల్లలు తల్లిదండ్రుల ఆదరణకు దూరమై ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న 2006 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు స్పందించారు. తమ వంతుగా ఆర్థిక సహాయం అందించి పిల్లలకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు భవిష్యత్తులోనూ తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులకు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో చాకటి శ్రీధర్ చారి, రంగు సురేష్ గౌడ్, రాజలింగు, ఇగరపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల జాతరలో పాల్గొన్న కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు


## బోనం ఎత్తుకున్న మేయర్ ధర్ని మధుకర్,కార్పొరేటర్లు

**మంచిర్యాల, 9,ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్‌లో నిర్వహించిన శ్రీ ఆదిపరాశక్తి అమ్మవారి బోనాల జాతర ఉత్సవాల్లో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేటర్లు కూడా పాల్గొని బోనం ఎత్తుకున్నారు . బోనాల జాతర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తి, సంప్రదాయం, సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. అమ్మవారి ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా సురేఖ ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ఆదిపరాశక్తి అమ్మవారి కృపతో మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. కాగా, బోనాల జాతర ఉత్సవాల్లో మంచిర్యాల



మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ ప్రత్యేకంగా పాల్గొని బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు. సంప్రదాయబద్ధంగా బోనం ఎత్తుకుని అమ్మవారిని దర్శించుకోవడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, పీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ ఇన్‌చార్జి నూకల రమేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో సాధారణం కంటే 18 శాతం అధిక వర్షపాతం




### 9 మండలాల్లో సాధారణం..

### 7 మండలాల్లో అధిక వర్షపాతం

**మంచిర్యాల, 9,ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షపాతం సాధారణ స్థాయిని మించి నమోదవుతోంది. ఆగస్టు 9 నాటికి జిల్లాలో సగటు సంచిత వర్షపాతం 664.9 మి.మీ.లిగా నమోదైంది. సాధారణంగా ఈ కాలానికి 565.4 మి.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటివరకు 18 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది. జిల్లాలోని 18 మండలాల్లో 9 మండలాల్లో సాధారణ వర్షపాతం, 7 మండలాల్లో అధిక వర్షపాతం, ఒక మండలంలో అత్యధిక వర్షపాతం, మరో ఒక మండలంలో లోటు వర్షపాతం నమోదైంది. తీవ్ర లోటు వర్షపాతం ఉన్న మండలం ఒక్కటీ లేకపోవడం గమనార్హం.

**బెల్లంపల్లిలో అత్యధికంగా..**

సంచిత వర్షపాతాన్ని పరిశీలిస్తే బెల్లంపల్లి మండలంలో సాధారణం కంటే ఏకంగా 66 శాతం అధికంగా వర్షపాతం నమోదై జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. కాసిపేటలో 47 శాతం, మందమర్రిలో 40 శాతం, మంచిర్యాలలో 38 శాతం, తాండూరులో 29 శాతం, లక్సెట్టిపేటలో 24 శాతం, వేమనపల్లిలో 21 శాతం అధిక వర్షపాతం నమోదైంది. జన్నారం మండలంలో సాధారణం కంటే 10 శాతం అధికంగా వర్షపాతం నమోదై సాధారణ వర్గంలో ఉంది. నస్పూర్‌లో 16 శాతం, జైపూర్‌లో 17 శాతం, భీమారంలో 1 శాతం, చెన్నూరులో 2 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది. కోటపల్లిలో మాత్రం సాధారణం కంటే 6 శాతం లోటు నమోదైంది. దండేపల్లిలో 30 శాతం లోటు వర్షపాతం నమోదైంది.

**నేడు ( ఆదివారం ) జిల్లాలో సగటు 8 మి.మీ. వర్షం**

ఆగస్టు 9న జిల్లాలో సగటున 8.0 మి.మీ. వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం కూడా 8.0 మి.మీ.గా ఉండటంతో నేటి వర్షపాతం సాధారణ స్థాయిలోనే ఉంది. అయితే మండలాల వారీగా తేడాలు కనిపించాయి. భీమిని మండలంలో అత్యధికంగా 19.1 మి.మీ., కన్నెపల్లిలో 13.0 మి.మీ., వేమనపల్లిలో 13.3 మి.మీ., భీమారంలో 15.6 మి.మీ. వర్షపాతం నమోదైంది. మొత్తంగా జిల్లాలో వర్షపాతం పరిస్థితి ప్రస్తుతం సంతృప్తికరంగా, సాధారణం కంటే అధికంగా కొనసాగుతోంది.

## రూ.20 లక్షలు డిమాండ్.. రూ.1.30 లక్షలు ఎందుకు ఇచ్చారు?

వ్యవసాయ అధికారే సమాధానం చెప్పాలి: దుర్గం దినకర్




**ఆసిఫాబాద్ ఆగస్టు 9 ప్రజా జ్యోతి** జిల్లా వ్యవసాయ అధికారిని బెదిరించి రూ.20 లక్షలు డిమాండ్ చేశారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. బెదిరింపులకు భయపడి రూ.1.30 లక్షలు చెల్లించినట్లు జరుగుతున్న ప్రచారంపై వాస్తవాలను అధికారులు వెలుగులోకి తేవాలని కోరారు.జిల్లా స్థాయి అధికారే బెదిరింపులకు భయపడి నగదు చెల్లించాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందని దినకర్ ప్రశ్నించారు. రూ.20 లక్షలు డిమాండ్ చేశారంటున్న నేపథ్యంలో రూ.1.30 లక్షలు ఎందుకు ఇచ్చారు? ఎవరి ఒత్తిడి మేరకు చెల్లించారు? అనే అంశాలపై జిల్లా వ్యవసాయ అధికారి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ఈ నగదు వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలను క్షేత్రస్థాయిలో విచారించాలని, చెల్లింపులకు దారితీసిన పరిస్థితులు, సంబంధిత వ్యక్తుల పాత్రపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. వాస్తవాలు నిగ్గుతేల్చి తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం తరపున కోరుతున్నట్లు దినకర్ తెలిపారు.

## కెరమెరిలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు..



**కెరమెరి, ఆగస్టు9(ప్రజా జ్యోతి కెరమెరి:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివారం కెరమెరి మండల కేంద్రంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా సాకడ ఎక్స్ రోడ్ నుంచి ఆదివాసీ భవన్ వరకు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయ వాయిద్యాలతో పాదయాత్రగా చేరుకున్నారు. మండల కేంద్రంలో ఉన్న గాంధీజీ, జ్యోతిబాపూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ భవన్లో ఉన్న కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ సంప్రదాయ బద్దంగా జెండాకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న పలువురు వ్యక్తులు మాట్లాడారు. ఆదివాసీ ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందిగా అమలు చేయాలని కోరారు. ఆదివాసీలు ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పటేల్లు, రాజ్ గోండ్ సేవా సమితి రాయి సెంటర్ సార్మేడిలు, సర్పంచులు, వివిధ ఆదివాసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత మరియు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు మూసివేయాల్సిందే!

## బట్టుపల్లిలో సీపీఎం అనుబంధ సంఘాల ఆందోళన



**ఆసిఫాబాద్ ఆగస్టు 9 ప్రజా జ్యోతి** గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ ఐద్వా, డీవైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం బట్టుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం గ్రామ సర్పంచ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి దుర్గం అనిత మాట్లాడుతూ.. బెల్ట్ షాపుల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు. గ్రామాల్లో మద్యం సులభంగా లభించడం వల్ల యువత మద్యానికి బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం కారణంగా కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, గొడవలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.మద్యం సేవించి ఇళ్లకు వస్తున్న వారి వల్ల మహిళలు, పిల్లలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. కుటుంబ ఆదాయంలో గణనీయమైన మొత్తం మద్యానికే ఖర్చవుతుండటంతో పిల్లల చదువులు, కుటుంబ అవసరాలు దెబ్బతింటున్నాయని అన్నారు. ప్రజల ఆరోగ్యం, గ్రామాల్లో శాంతిభద్రతలు, మహిళలు, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేశారు. అనధికారిక మద్యం విక్రయాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బెల్ట్ షాపులు మూసివేసే వరకు ప్రజలను సమీకరించి దశలవారీగా ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాచర్ల వినోద, కోశాధికారి షాహిని, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, ఉపాధ్యక్షుడు దుర్గ నిఖిల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముంజం ఆనంద్, ఆర్టీఏ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌తో పాటు మహిళలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు

# ప్రజా రక్షణే ధ్యేయం.. రోడ్డు మరమ్మతుల్లో పోలీసుల మానవత్వం

ప్రమాదకరంగా మారిన రాళ్లవాగు వంతెన వద్ద తక్షణ చర్యలు..

క్వారీ మార్గం మూసివేత




**మంచిర్యాల, 9,ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రజల రక్షణ, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహిస్తున్న పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతలోనూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. రహదారులపై ఏర్పడిన గుంతలు, దెబ్బతిన్న వంతెనలు, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదాలు తలెత్తకుండా అవసరమైన సందర్భాల్లో తక్షణమే స్పందిస్తూ పోలీసుల సామాజిక బాధ్యతను చాటుతున్నారు. ఇటీవల మంచిర్యాల పరిధిలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఏసీసీ క్వారీ మార్గంలోని రాళ్లవాగు వంతెన వద్ద రహదారి తీవ్రంగా దెబ్బతిని కుంగిపోయింది. దీంతో వంతెన వద్ద రహదారి పరిస్థితి ప్రమాదకరంగా మారి, ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులకు ముప్పు ఏర్పడింది. రహదారి దెబ్బతిన్న విషయం తెలిసినప్పటికీ కొందరు వాహనదారులు అదే మార్గంలో ప్రయాణిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఏ సమయంలోనైనా ప్రమాదం జరిగే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న మంచిర్యాల ట్రాఫిక్ సీఐ హన్నన్ సిబ్బందితో కలిసి వెంటనే రాళ్లవాగు వంతెన వద్దకు చేరుకున్నారు. అక్కడ రహదారి, వంతెన పరిస్థితిని స్వయంగా పరిశీలించి ప్రమాద తీవ్రతను అంచనా వేశారు. వాహనదారులు ప్రమాదకర ప్రాంతంలోకి ప్రవేశించకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా దెబ్బతిన్న రహదారి వద్ద తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో పాటు క్వారీ వైపు వెళ్లే మార్గాన్ని మూసివేయించారు. ప్రమాదకర ప్రాంతాన్ని వాహనదారులు గుర్తించే విధంగా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టి రాకపోకలను నియంత్రించారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ప్రమాదం జరగకముందే ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించాలనే ఉద్దేశంతో పోలీసులు చర్యలు చేపట్టారు. వర్షాల కారణంగా రహదారులు, వంతెనలు దెబ్బతిన్న ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల ట్రాఫిక్ సీఐ హన్నన్ మాట్లాడుతూ, దెబ్బతిన్న రహదారుల పరిస్థితిని వాహనదారులు గమనించి, ప్రమాదకర ప్రాంతాల్లో ప్రయాణించకుండా ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారుల పరిస్థితి ఎప్పుడు ఎలా మారుతుందో తెలియని నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాత్రి వేళల్లో దెబ్బతిన్న రహదారులు, వంతెనలపై ప్రయాణించేటప్పుడు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. వర్షాలు అధికంగా కురిసే సమయంలో రహదారులపై నీరు నిలవడం, గుంతలు ఏర్పడటం, వంతెనలు దెబ్బతినడం వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున వాహనదారులు వేగాన్ని నియంత్రించుకోవాలని, ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకుండా పోలీసుల సూచనలను పాటించాలని అధికారులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజల ప్రాణాలను కాపాడటం, ప్రమాదాలను ముందుగానే నివారించడం పోలీసుల ప్రధాన బాధ్యతల్లో ఒకటని అధికారులు పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు సంబంధించిన ప్రతి సందర్భంలో పోలీసులు తక్షణమే స్పందిస్తారని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా రహదారుల పరిస్థితిని గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టడం ద్వారా పోలీసుల సామాజిక బాధ్యతను చాటుతున్నారని అన్నారు. రాళ్లవాగు వంతెన వద్ద ప్రమాదకర పరిస్థితిని గుర్తించి పోలీసులు సకాలంలో స్పందించడం, తాత్కాలిక మరమ్మతులు చేపట్టడం, క్వారీ వైపు వెళ్లే మార్గాన్ని మూసివేయించడం, వాహనదారుల రాకపోకలను నియంత్రించడం వంటి చర్యలపై స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యతనిస్తూ పోలీసులు చూపుతున్న చొరవ, మానవత్వం, సామాజిక బాధ్యతను స్థానికులు అభినందించారు.

# సత్యశోధన.. సమాజ మార్పుకు స్ఫూర్తిదాయక సందేశం!

## మహాత్మా జ్యోతిబా పూలే జీవితంపై ఆకట్టుకున్న నాటిక

## పెద్ద సంఖ్యలో తరలివచ్చిన సింగరేణి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు





**మంచిర్యాల, 9,ఆగస్టు (ప్రజా జ్యోతి):**బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహాత్మా జ్యోతిబా పూలే జీవితం, ఆయన చేసిన సామాజిక సంస్కరణలు, మహిళా విద్య కోసం సాగించిన ఉద్యమాన్ని కళ్లకు కట్టినట్లు చూపించిన 'సత్యశోధన' నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్ సీఈఆర్ క్లబ్ ప్రాంగణంలోని గోదావరి ఫంక్షన్ హాల్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నాటికను ప్రదర్శించారు కార్యక్రమానికి సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి నాటిక ప్రదర్శనను ప్రారంభించారు. 'సత్యశోధన' నాటికలో మహాత్మా జ్యోతిబా పూలే జీవితంలోని ముఖ్య ఘట్టాలతో పాటు, సమాజంలోని అసమానతలపై ఆయన చేసిన పోరాటం, అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి, ముఖ్యంగా మహిళలకు విద్య అందించేందుకు సావిత్రీబాయి పూలేతో కలిసి చేపట్టిన చారిత్రాత్మక ఉద్యమాన్ని కళాకారులు అద్భుతంగా ఆవిష్కరించారు. నాటి సామాజిక పరిస్థితులు, పూలే దంపతులు ఎదుర్కొన్న సవాళు విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలన్న వారి సంకల్పాన్ని నాటిక రూపంలో ఎంతో ఆసక్తికరంగా ప్రదర్శించారు. ఆద్యం?తం ఉత్కంఠభరితంగా సాగిన నాటికలో కళాకారుల నటన, సంభాషణలు, సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలు, ఆయన సామాజిక సేవ నేటి తరానికి స్ఫూర్తినిచ్చే విధంగా నాటికను మలచడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రదర్శన అనంతరం ప్రేక్షకులు నాటికపై ప్రశంసలు కురిపిస్తూ, ఇటువంటి చారిత్రాత్మక, సామాజిక చైతన్య



కార్యక్రమాలు యువతలో అవగాహన పెంచేందుకు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై నాటికను ఆసక్తిగా తిలకించారు. ముఖ్యంగా చిన్నారులు సైతం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు, బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ముస్కే సమ్మయ్య, ఎస్ఓటుజీఎం కృష్ణ ప్రసాద్, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, డీవైపీఎం క్రాంతి కుమార్, బద్రి బుచ్చయ్య తొ పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ఎస్సీ--ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానికులు, విద్యార్థులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుజాయిత్ ఖాన్‌కు ఘన సన్మానం

### కెరమెరి కాంగ్రెస్ నేతలతో శ్యాంనాయక్ సమావేశం

**కెరమెరి ఆగష్టు 9 ప్రజా జ్యోతి** కెరమెరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన మహమ్మద్ సుజాయిత్ ఖాన్‌ను ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీర శ్యాంనాయక్ ఘనంగా సన్మానించారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో సుజాయిత్ ఖాన్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కెరమెరి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో శ్యాంనాయక్ సమావేశమయ్యారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని



పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దేవీదాస్, గోగర్ల రాజయ్య, రాథోడ్ సుదర్శన్, జాదవ్ ప్రకాష్, ఝురి సర్పంచ్ ఆత్రం లక్ష్మణ్, సయ్యద్ ఏజాజ్, దండుగుల ఎల్లప్ప, షేక్ యూసుఫ్ సేట్, షేక్ ఫయాజ్, ఉత్తమ్ నాయక్, మొహర్లే నాగేష్, మాచర్ల మారుతి, షేక్ మహమ్మద్, పిట్ల గిడ్డప్ప, చెల్ల దుర్గమ్మ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ దుస్తుల్లో కలెక్టర్, ఎస్పీ

### ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణ



**ఆసిఫాబాద్ ఆగష్టు 9 ప్రజా జ్యోతి** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ కె. హరిత, ఎస్పీ నీతిక పంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ఇద్దరు అధికారులు సంప్రదాయ దుస్తులు, ఆభరణాలు ధరించి వేడుకలకు హాజరయ్యారు. వేడుకలకు వచ్చిన కలెక్టర్, ఎస్పీకి గిరిజన పెద్దలు, మహిళలు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. దీంతో కార్యక్రమ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గిరిజన కళాకారులతో కలిసి కలెక్టర్, ఎస్పీ రేలా పాటలకు అడుగులు వేయడం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారితో కలిసి నృత్యం చేస్తూ ఆదివాసీ సంస్కృతిపై తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఉన్నతాధికారులు తమతో కలిసి వేడుకల్లో పాల్గొనడంతో గిరిజనులు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్ బి కాలనీ డివిజన్‌లోని పలు ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. బోనాలు కేవలం అమ్మవారికి సమర్పించే నైవేద్యం మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, భక్తి విశ్వాసాలకు, తరతరాలుగా కొనసాగుతున్న సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోతరాజుల వీరత్వం, డప్పుల దరువులు, అమ్మవారి ఘటాల ఊరేగింపులు, ఆడపడుచుల భక్తిశ్రద్ధలు తెలంగాణ జీవన సంస్కృతికి సజీవ రూపాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా మన సంస్కృతి, భాష, యాస, పండుగలు ప్రజలను ఏకం చేసిన శక్తిగా నిలిచాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులను కలిసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణఆడపడుచులందరికీప్రజలందరికీ బోనాల పండుగ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలను అందించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు ప్రభుదాస్ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్ బి కాలనీ డివిజన్‌లోని పలు ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. బోనాలు కేవలం అమ్మవారికి సమర్పించే నైవేద్యం మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, భక్తి విశ్వాసాలకు, తరతరాలుగా కొనసాగుతున్న సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోతరాజుల వీరత్వం, డప్పుల దరువులు, అమ్మవారి ఘటాల ఊరేగింపులు, ఆడపడుచుల భక్తిశ్రద్ధలు తెలంగాణ జీవన సంస్కృతికి సజీవ రూపాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా మన సంస్కృతి, భాష, యాస, పండుగలు ప్రజలను ఏకం చేసిన శక్తిగా నిలిచాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులను కలిసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణఆడపడుచులందరికీప్రజలందరికీ బోనాల పండుగ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలను అందించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు ప్రభుదాస్ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాచారం లో మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ :** బోనాలను పురస్కరించుకొని నాచారంలో శ్రీ మహంకాళి అమ్మవారికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మెతుకు శ్రీనివాస్ రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆదివారం పరమేశ్వర్ రెడ్డి నాచారంలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ ఛైర్మన్ మెతుకు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు, అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు..
అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు, సునీల్ రెడ్డి,
టి హెచ్ బాలరాజు, కృష్ణ యాదవ్, తన్నీరు రాకేష్, నర్సింగ్ రావు, ఉమ, డివిజన్ అధ్యక్షులు నూతలకంటి రాజు, సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి రామ్ రెడ్డి,మామిడాల రాజ్ రెడ్డి,రమేష్ గౌడ్, హెచ్ ఆర్ మోహన్, శ్రీకాంత్ గౌడ్, బండారి రఘు, సంతోష్ రెడ్డి, చందు నాయక్, పూర్ణిమ, నందులాల్, షహీన్, నజ్మా, కలావతి, విజయ, జూపల్లి రాజేష్, బొల్లం నరేష్, బద్రయ్య, అశ్వత్థామ రెడ్డి, భావన గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కొత్త వెంకటేష్ గౌడ్, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ ఉత్సవములో పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా

**శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం,నల్లగండ్ల డివిజన్, గోపన్‌పల్లి లోని ఈదమ్మ ఆలయం లో బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించి, తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,పంటలు బాగా పండాలని,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాగం జంగయ్య యాదవ్, హరిశంకర్, నరసింహ,రాము, రాజు,రమేష్, నరేష్, శ్రీకాంత్‌లి తో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.

# అర్చన కాలనీలో ఘనంగా ఆషాఢమాస బోనాలు

**మేడ్చల్ :** ఆషాఢ బోనాల సందర్భంగా మేడ్చల్ సర్కిల్ పరిధిలోని కిష్టాపూర్ – పూడూరు డివిజన్‌లో గల కిష్టాపూర్ అర్చన కాలనీలో ఆదివారం నల్లపోచమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఉదయం ఘటమును ఊరేగింపుగా తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించడం జరిగింది. అనంతరం కాలనీ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను అలంకరించి, నల్లపోచమ్మ అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

## మణికొండ లోని వెంకటేశ్వర కాలనీలో బోనాల ఉత్సవాలలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**రాజేంద్రనగర్ :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండలోని నెక్నంపూర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీలోని మైసమ్మ గుడి వద్ద బోనాల సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా అమ్మవారికి ప్రార్ధనలు చేసినట్లు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, కాంగ్రెస్ పార్టీ నేక్నంపూర్ డివిజన్ అధ్యక్షుడు జితేందర్, నాయకులు కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, అహ్మద్ షా ఖాన్, రాజు, రవికాంత్, నరేందర్, శ్రీనివాస్, వేణు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ బోనాల వేడుకల్లో పాల్గొన్న మల్ రెడ్డి రంగారెడ్డి...

## మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా పేర్కొన్న ఎమ్మెల్యే...

## గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం...

**ఇబ్రహీంపట్నం :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో జరిగిన మహంకాళీ బోనాల వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

# సిర్పూర్ (టి) లో ప్రపంచ ఆదివాసి హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆదివాసులు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న అఖిల భారత మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి.అదిత**

**కట్టుదిట్టమైన పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేసిన ఎస్సై బి. సాగర్:బి**

**ఆదివాసులతో కలిసి కొమురం భీం, అంబేద్కర్, విగ్రహాలకు పూలదండలు వేసి ఘన నివాళులు:**

**అనంతరం ఆదివాసు లతో కలిసి మారుమూల గిరిజన ప్రాంతం చీలపల్లి రోడ్లను సందర్శించిన అదిత సొంత ఖర్చులతో వంతెనలు నిర్మిస్తానని ఆదివాసులకు హామీ:**

**ఆగస్టు 9,సిర్పూర్ (టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండలం లో ఆదివాసి సంఘాల ఆధ్వర్యం లో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ నేషనల్ సెక్రటరీ బి.అదిత, ఆదివాసులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఆశ్రమ బాలిక పాఠశాల వద్ద ఉన్న కొమురం



భీం విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆదివాసులకు కలిసి ఆశ్రమ బాలికల పాఠశాల కొమురం భీం, విగ్రహం నుండి డోనాల్ ప్రాంతంలోని జై భీమ్ నగర్ లో ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు. సిర్పూర్(టి) ఎస్ఐ సాగర్ ఆధ్వర్యంలో పోలీసులను మోహరించి కట్టుదిట్టమైన భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం గిరిజన ఆదివాసులతో కలిసి గిరిజన అడవి ప్రాంతమైన చీలపల్లి బయలుదేరి చీలపల్లి లో కొమురం భీం విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం గ్రామ ప్రజలు ఆదివాసి సంఘాలు, గ్రామ ప్రజలు మాట్లాడు తూ.... ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా తమ సమస్య లను పట్టించుకునే నాధుడు లేదని, తమ గ్రామం చీలపల్లికి రోడ్డు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నా మని, వంతెనలు లేక గుంతలు పడిన రోడ్ల ద్వారా ఆదివాసులు ప్రాణాలు కోల్పోతున్నా మని ఎన్నో సమస్యలతో అవస్థలు పడుతున్నా మని తమ గ్రామాన్ని సందర్శించిన మీరు మా గ్రామ ప్రజల సమస్య లను వెంటనే పరిష్కరించాలని రోడ్డు సౌకర్యం సౌకర్యం లేక రాకపోకలకు అంతరాయం ఏర్పడు తుందని సమ గ్రామాన్ని వెంటనే వంతెనలు బ్రిడ్జిలు నిర్మించాలని వినతి పత్రం సమర్పించగా అఖిల భారత మహిళా కాంగ్రెస్ కార్యదర్శి బి. అదిత మాట్లాడుతూ... తన సొంత నిధులతో చీలపల్లి మార్గంలో 2 వంతెనల నిర్మాణ పనులకు వచ్చే నెలలోనే శ్రీకారం చుడతానని ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా చీలపల్లి గ్రామంలోని వాడవాడలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై వారితో మాట్లాడుతూ వారి సమస్యలను వింటూ అతి త్వరలోనే పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆదివాసి గిరిజన ప్రజలకు హామీ కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు,మాజీ సర్పంచులు,గ్రామ పటేళ్లు, గ్రామ పాలకులు ఆదివాస గిరిజన ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు